నేడు జంగుబాయి గుహలో దీపోత్సవం

● శుక్రవారం నుంచి జాతర షురూ

కెరమెరి, జనవరి 1: ఆదివాసీల వరప్రదాయిని జంగుబాయి వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. గురువారం అమ్మవారు కొలువైన గుహల్లో కటోడాల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో భక్తుల కోలాహలం మధ్య జనజాతర ప్రారంభంకానున్నది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని మహరాజ్‌గూడ అటవీ ప్రాంతం సహ్యాద్రి పర్వతంలోని గుహల్లో జంగుబాయి జ్యోతి(దీపం) రూపంలోభక్తులకు దర్శనం ఇవ్వనున్నది. భక్తుల కోరికలను నెరవేర్చే అమ్మవారి దర్శనం కోసం ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇక్కడ జరిగే సంస్కృతి, సంప్రదాయాలు అన్నింటికి భిన్నంగా కనిపిస్తాయి. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలను ఇప్పటికీ ఆదివాసీలు ఆచారిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్నారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో నెలపాటు వేడుకలు జరుపుకొంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

నేటి నుంచి పత్తికొనుగోళ్లు నిలిపివేత

బెల్లంపల్లి, జనవరి 1: బెల్లంపల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను గురువారం నుంచి తాత్కాలికంగా బంద్ చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి నిల్వలు పెద్దఎత్తున పేరుకుపోవడంతో ఈ నెల 5 వరకు కొనుగోళ్లు నిలిపివేస్తామని, 6 నుంచి పునఃప్రారంభిస్తామని వెల్లడించారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం: తల్లీబిడ్డ క్షేమం

పెంచికల్ పేట్, జనవరి 1: కొండపల్లికి చెందిన ఆత్రం పార్వతి మంగళవారం రాత్రి పురిటినొప్పులు ప్రారంభం కావడంతో 108 అంబులెన్స్‌ను సంప్రదించారు. మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా, బెల్లంపల్లికి చేరుకోగానే నొప్పులు అధికమయ్యా యి. ఈఎంటీ సుధాకర్, పైలెట్ కిష్టయ్య చొరవ తీసుకొని ప్రసవం చేయగా, పార్వతి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కాగా, తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వారు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అంబులెన్స్ సిబ్బందిని పలువురు ప్రశంసించారు.

6న వైద్య శిబిరం

కాసిపేట, జనవరి1: మండల కేంద్రంలోని కాసిపేట, ముత్యంపల్లి సమీపంలోని హనుమాన్ మందిరం వద్ద ఈ నెల 6న ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నేత్ర శిబిరం చైర్మన్ వుష్కెమల్ల రాజేందర్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'సడక్ సురక్ష'పై అవగాహన

వాంకిడి, జనవరి1: మండలం కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు సడక్ సురక్ష అభియాన్‌లో భాగంగా బుధవారం వాంకిడి అసిస్టెంట్ మోటార్ వాహనాల అధికారి మాధవి రోడ్డు భద్రత నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆటోలో ప్రయాణించే వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. .

దేశీదారు పట్టివేత

రెబ్బెన, జనవరి 1: కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తరలిస్తున్న దేశీదారు కాటన్లను పట్టుకున్నట్లు రెబ్బెన సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. కారుతో పాటు దేశీదారు కాటన్లకు స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశామన్నారు.

బెల్లంపల్లి: మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యకు కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, యువకులు

హ్యాపీ న్యూ ఇయర్

● అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు ● కేక్‌లు కట్ చేసి..స్వీట్లు పంచి సంబురాలు
● ప్రజలకు శుభాకాంక్షలు చెప్పిన అధికారులు, ప్రజాప్రతినిధులు ● ఆకట్టుకున్న రంగువల్లులు

హాజీపూర్: మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

మంచిర్యాల అర్బన్/ హాజీపూర్/ బెల్లంపల్లి/ దండేపల్లి/కోటపల్లి/తాండూర్/, మందమర్రి /దహెగాం/ ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/ కౌటాల/ చెన్నూర్ టౌన్/మందమర్రి రూరల్, జనవరి 1: మంచిర్యాల, ఆసిఫాబాద్ కుమ్రంభీం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల అంబురాన్నంటాయి. కోటి ఆశలతో శతకోటి ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి బుధవారం ప్రజలు స్వాగతం పలికారు. అర్ధరాత్రి నుంచే కేక్‌లు కట్ చేస్తూ, స్వీట్లు పంచిపెడుతూ సంబురాలు జరుపుకొన్నారు. మహిళలు తెల్లవారు జాము నుంచి ఇంటి ముందుర రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మరో వైపు ప్రధా న ఆలయాలన్నీ భక్తులతో కిటకిటాలాడాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాత్రి నుంచే పోలీస్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేపట్టారు. వేడుకల్లో భాగంగా మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావును హాజీపూర్ మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, నాయకులు రావుల వెంకటేశ్, సోగాల కిష్టయ్య ఆయన స్వగృహంలో కలి సి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను ఆయన నివాసంలో బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, నాయకులు నూనె టి సత్యనారాయణ, చంద్రశేఖర్, గోపీ, అలీ, సాయి, మంజిత్, మహేందర్, మనీ తదితరులు కలిసి నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆసిఫాబాద్ కుమ్రంభీం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రేకు కాగజ్ నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అధికారులు, నేతలు పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్: కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు పూలమొక్క అందజేస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

మంచిర్యాల అర్బన్: డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

శ్రీరాంపూర్‌లో 114శాతం బొగ్గు ఉత్పత్తి

శ్రీరాంపూర్, జనవరి 1: శ్రీరాంపూర్ ఏరియా డిసెంబర్‌లో 114 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జీఎం ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భ గనుల్లో 90 శాతం, ఓసీపీల్లో 121శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్కే-5లో 96శాతం, ఆర్కే-6లో 103, ఆర్కే-7లో 81, ఆర్కేన్యూటెక్‌లో 101, ఎస్ఆర్పీ-1లో 90, ఎస్ఆర్పీ-3లో 86 శాతం, ఇందారం-1ఏలో 87, శ్రీరాంపూర్ ఓసీపీలో 162, ఇందారం ఓసీపీలో 33శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. గడిచిన 9నెలల్లో 78 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని, మిగిలిన మూడు నెలల్లో వంద శాతం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 27న అత్యధికంగా 28,509 టన్నులు, డిసెంబర్ 30న భూగర్భ గనుల్లో అత్యధికంగా 5,578టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని వివరించారు. అలాగే శ్రీరాంపూర్ ఓసీపీలో మొదటిసారిగా డిసెంబర్‌లో 162శాతం బొగ్గు ఉత్పత్తి చేశామన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో నూతనంగా 350క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, సీనియర్ పీవో కాంతారావు, తదితరులు ఉన్నారు.

ట్రస్ట్ భూమిని కాపాడుతాం

ట్రస్ట్ భూమిలో జెండాలు పాతుతున్న దళిత మహర్ నాయకులు

వాంకిడి, జనవరి 1: పూలే అంబేద్కర్ బుద్ధ భూమి సామాజిక ట్రస్ట్‌కు ప్రభుత్వం కేటాయించిన భూమిని కాపాడుకుంటామని ట్రస్ట్ అధ్యక్షుడు విజయ ఉప్రే, భారతీయ బౌద్ధ మసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాహుల్కర్, సమాజ్ క్రాంతి ఆగాడి జిల్లా అధ్యక్షుడు డీ తిరుపతి పేర్కొన్నారు. బుధవారం శౌర్య డివోషనల్ పురస్కరించుకొని బెండార సమీపంలోని బోడగుట్ట వద్ద ట్రస్ట్‌కు ప్రభుత్వం కేటాయించిన భూమిని పలు సంఘాలతో కలిసి పరిశీలించారు. అనంతరం సదరు స్థలంలో పంచశీల జెండాలను ఏర్పాటుచేశారు. ఇక్కడ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి విలాస్ కోబ్రాగడే, కోశాధికారి, సమాజ అధ్యక్షుడు మహాత్మా రాజేంద్రప్రసాద్, ట్రస్ట్ సభ్యులు చునార్కార్ సరోజ, కొబ్రగడే గాంగుబాయి, హిర్షాన్ గేడాం, దుర్గం పుష్ప, దుర్గం రుక్మిణి, జాడే సావిత్రి బాయి, రమాబాయి, తదితరులు ఉన్నారు.

సమష్టిగా లక్ష్యాన్ని అధిగమించాలి

సమీక్షా సమావేశంలో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, జనవరి 1: బెల్లంపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలు సమష్టిగా అధిగమించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం ఆఫీస్‌లో బుధవారం ఏరియా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పీవో మచ్చగిరి నరేందర్, డీజీఎం(సెక్యూరిటీ) ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గోలేటి సీహెచ్‌పీ ఇన్‌చార్జి కోటయ్య, డీవైసీఎంవో మధుకుమార్ పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

మందమర్రి: కేకే 5గని ఉద్యోగులకు పదోన్నతి పత్రాలను అందజేస్తున్న ఇన్‌చార్జి మేనేజర్

మందమర్రి, జనవరి 1: సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే ఐదు గని ఆవరణలో బుధవారం 22మంది ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ పదోన్నతి పత్రాలను ఇన్‌చార్జి మేనేజర్ సీహెచ్ రమేశ్ అందజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జి జశ్వంత్, ఇంజినీర్ శ్రీనివాస్, అండర్ మేనేజర్ రవి, సంక్షేమశాఖ అధికారి కార్తీక్, మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్ ఆకుల రవళి, తదితరులు ఉన్నారు.

కాసిపేట, జనవరి 1: కాసిపేట వన్ గనిలో జీఎం జీ దేవేందర్ ముందుగా కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. అలాగే కాసిపేట ఒకటో గనిలో 49 మంది ఉద్యోగులకు మేనేజర్ భూ శంకరయ్య పదోన్నతుల పత్రాలు అందించారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్, రక్షణాధికారి రవీంద్ర నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్, భూక్యా సుమన్, సంక్షేమాధికారి మీర్జాగౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్, బన్న లక్ష్మణ్‌దాస్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేందర్, లింగయ్య, రవి, అనిల్, శ్రీనివాస్, రంజిత్ ఉన్నారు.

శ్రీరాంపూర్, డిసెంబర్ 1: శ్రీరాంపూర్ ఆర్కే-6 గనిలో కార్మికులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ (ఎస్ఎల్‌పీ) లేఖలను మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య బుధవారం అందజేశారు. అనంతరం అధికారులు, కార్మికులు మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఇక్కడ సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ కొమురయ్య, ఈఈ శ్యామ్ కుమార్, సీనియర్ పీవో సురేందర్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి సదానందం, నాయకులు నర్సయ్య, నగేశ్, రాంచందర్, అడ్డు శ్రీనివాస్, సంతోష్, సురేశ్, కంది శ్రీనివాస్, సంపత్‌కుమార్, నజీర్ ఉన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ-1గ నిలో మేనేజర్ విజయ్‌కుమార్ కార్మికులకు ఎస్ఎల్‌పీ లేఖలు అందించారు. ఇక్కడ సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్‌కుమార్, సీనియర్ పీవో సాధన్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి రాజయ్య, సహాయ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

మైనార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, జనవరి1: రామకృష్ణాపూర్ ముస్లీం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏజోన్‌లో గల బిలాల్ మస్జిద్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ బుధవారం ఆవిష్కరించారు. ఇక్కడ బిలాల్ మస్జిద్ అధ్యక్షుడు అఫ్జల్, సదర్ ఆరీఫ్, ఖాజాషరీఫ్ పాషా, ఖాజాబాయ్, అంకుష్, ఇమ్రాన్, నూరుద్దీన్, తహర్, అన్వర్, షఫీ, ఖాదర్, సమ్రాన్, మెరాజ్, అలీమ్‌పాషా, తదితరులు ఉన్నారు.

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు?

కాగజ్‌నగర్, జనవరి 1: కాగజ్‌నగర్‌లోని త్రిశూల్ పహాడ్‌పై ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థి శ్రీధర్‌ను బుధవారం వేకువజామున స్టడీ అవర్‌లో నిద్రలేపే క్రమంలో ఉపాధ్యాయుడు కొట్టినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న విద్యార్థి తండ్రితోపాటు మరికొందరు విద్యాలయానికి చేరుకొని సదరు ఉపాధ్యాయుడితోపాటు మరో ఇద్దరిని చితకబాదినట్లు సమాచారం. ప్రస్తుతం విద్యార్థి చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై రూరల్ ఎస్ఐ సందీప్‌ను సంప్రదించగా, తమను ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్పష్టం చేశారు.

ఉద్యోగికి సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 1: పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ కామిల్ల వినయ్‌ప్రశాంత్‌ను బుధవారం కృష్ణాకాలనీలోని వెస్లీ చర్చి సీజోన్‌లో ఫాస్టర్ సురేశ్, ఫాస్టరేట్ సెక్రటరీ అగిస్టిన్, ట్రెజరర్ ఫిల్మన్‌రాజు సన్మానించారు. ఇక్కడ సభ్యులు ఎంబోయాజు వైఎస్ వేదకుమార్, లీలావతి, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన యువ నేత

ఎమ్మెల్సీ కవితను కలిసిన పవన్‌వర్మ

దండేపల్లి, జనవరి1: ఎమ్మెల్సీ కవితను దండేపల్లి మండలం ముత్యంపేటకు చెందిన బీఆర్ఎస్‌వీ నాయకుడు తోట పవన్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశాడు. బుధవారం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌వీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కోరారు. బీఆర్ఎస్‌వీ మరింత బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించినట్లు పవన్ తెలిపారు.

మా భూమి కబ్జా చేసిన్రు..

● ఈ వయసులో ఆఫీస్‌ల చుట్టూ తిరగలేకపోతున్నాం
● సార్లూ సాయం చేయండంటూ వృద్ధ దంపతుల వేడుకోలు

మాట్లాడుతున్న బాధిత వృద్ధ దంపతులు సత్యనారాయణ-పద్మ

కాసిపేట, జనవరి 1: ముత్యంపల్లి గ్రామ పంచాయతీలోని గురువాపూర్ శివారులో గల తమ భూమిని ఈర్ల సుధాకర్ కబ్జా చేసి.. ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మంథనికి చెందిన వృద్ధ దంపతులు ఇనిగంటి సత్యనారాయణరావు-పద్మ కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవన్‌లో వారు మాట్లాడారు. గురువాపూర్ శివారులోని 74/1, 74/1/1 సర్వే నంబర్లలోని 49.34 ఎకరాలు భూమి కొనుగోలు చేయగా, 22ఎకరాలు పట్టా చేయగా.. మిగతా భూమిని ఈర్ల సుధాకర్ కబ్జా చేశాడని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు.

జిల్లా అధ్యక్షుడిగా సుమన్

కాసిపేట, జనవరి 1: మండల కేంద్రానికి చెందిన నగురారపు సుమన్ తెలంగాణ దివ్యాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర నాయకులు సుమన్‌ను నియామక పత్రాన్ని అందించారు. సుమన్‌ను పలువురు అభినందించారు.

పోస్టర్లు విడుదల

కెరమెరి, జనవరి 1: చిన్నపాట్నాపూర్‌లో గురువారం నుంచి ప్రారంభమయ్యే ఓం రాజ్ వంగేపురి భీమయ్యక్ దేవస్థానం వేడుకల పోస్టర్లను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బుధవారం విడుదల చేశారు. ఆలయ కమిటీ నాయకులు పీవో, ఎమ్మెల్యేలను వేర్వేరుగా కలిసి పూజ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. 2న పూజ, గంగా స్నానంతో వేడుకలు ప్రారంభమవుతాయని, 3న అగ్నిగుండ ప్రవేశం, 4న సాంస్కృతి కార్యక్రమాలు, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ముల్కలపేటకు కొత్త బస్సు

వేమనపల్లి, జనవరి 1: ముల్కలపేట గ్రామానికి బుధవారం కొత్త ఆర్టీసీ బస్సు వచ్చింది. దీంతో గ్రామస్తులు, నాయకులు బస్సుకు ఘన స్వాగతం పలికారు. గతంలో వచ్చే ఆర్టీసీ బస్సు తరుచూ మరమ్మతులు అవుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులను బీఆర్ఎస్ మండలధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి బస్సును వేయించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు బోర్కుటి సంతోష్, బుర్రి రమేశ్‌గౌడ్ ఉన్నారు.

ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, జనవరి 1: బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి శ్రీ భీమన్న క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. ఓపెన్ జిమ్‌ను బుధవారం రాత్రి పరిశీలించి మాట్లాడారు. ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ప్రజలు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ భీమన్న క్రీడా మైదానంలో క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించామన్నారు. దానికి తోడు ఓపెన్ జిమ్‌ను కుడా ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, తదితరులు ఉన్నారు.

కార్మికులకు సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 1: శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 గనిలో పదవీ విరమణ పొందిన కార్మికులు ఏల్పుల కొమురయ్య, ఆర్జున్, రాంటెంకి లచ్చయ్య, కనుకొంట్ల కొమురయ్యను మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య బుధవారం సన్మానించారు. అనంతరం వారికి సంస్థ నుంచి అందిన టర్మినల్ బెనిఫిట్ చెక్కులు అందించారు. ఇక్కడ సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ కొమురయ్య, ఈఈ శ్యామ్‌కుమార్, సీనియర్ పీవో సురేందర్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి సదానందం, నాయకులు నర్సయ్య, నగేశ్, రాంచందర్, అడ్డు శ్రీనివాస్, సంతోష్, సురేశ్, కంది శ్రీనివాస్, సంపత్‌కుమార్, నజీర్ ఉన్నారు.

కార్మికుడిని సన్మానిస్తున్న మేనేజర్

జెండా పండుగను జయప్రదం చేయండి

రెబ్బెన, జనవరి 1: భీమా దేవర జెండా పండుగను జయప్రదం చేయాలని ఆదివాసీ కొలావార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడిపె వెంకటేశ్ పిలుపు నిచ్చారు. తుంగెడ, రోళ్లపహాడ్ గ్రామాలలో బుధవారం గ్రామ పెద్దలు, యువతతో కలిసి జెండాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 8న 23వ భీమదేవర జెండా పండుగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజున ప్రతి గ్రామంలో జెండాలు ఆవిష్కరించి, కొలావార్ సంస్కృతి సంప్రదాయాలను అనుసరించాలని కోరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు విలాస్, తుంగెడ గ్రామ అధ్యక్షుడు నాయిని సంతోశ్, మాజీ సర్పంచ్ బండి తులసీరాం, దడ్డి అశోక్, వెంకటేశ్, సంతోశ్, భిక్షపతి, ఆత్రం మొండి, భీమన్న దేవార పూజారి ఎర్గటి చంద్రయ్య ఉన్నారు.

జెండాలు ఆవిష్కరిస్తున్న ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం నాయకులు

ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి సాయం అందిస్తున్న భక్తులు

కాసిపేట, జనవరి 1: దేవాపూర్ అచ్యుత్‌రావ్ గూడెంకు చెందిన ఆత్రం సత్యవతి ఇల్లు వారం క్రితం గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధం కాగా, బాధిత కుటుంబానికి బుధవారం పరమహంస సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం ఇప్పలగూడ ఆధ్వర్యంలో రూ.5,350, నూతన దుస్తులు అందించారు. ఇక్కడ పరమహంస సద్గురు పూలాజీ బాబా ఇప్పలగూడ ధ్యాన కేంద్రం అధ్యక్షులు పెంద్రం రాజు, కుర్సెంగ అచ్యుత్ రావ్, వెడ్మ బాపు రావ్, కనక రాము, మడావి తిరుపతి, ఆత్రం రాజు, కుడ్మెత జైతు, కుర్సెంగ సోము, పెంద్రం పత్తు బాయి, కుడ్మెత అర్జు బాయి, కుడ్మెత జంగు బాయి, వెడ్మ గిర్జు బాయి, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మంచిర్యాల అర్బన్, జనవరి 1: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ ప్రాంతంలో ట్రాలీ ఢీకొని బుధవారం మృతి చెందినట్లు పట్టణ సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. సీఐ తెలిసిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీకి చెందిన మహంకాళి శ్రీనివాస్ (50) బుధవారం తన అన్న అంజయ్యను కలిసేందుకు ఐబీ ప్రాంతానికి వెళ్లాడు. మా విందు హోటల్ ముందునుంచి రోడ్డు దాటుతున్న క్రమంలో శ్రీరాంపూర్ నుంచి అతివేగంగా వస్తున్న టాటా ట్రాలీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్‌ను వెంటనే దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాస్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. కాగా, శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

2025 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు.



జిల్లెల్ల మహేష్ గౌడ్ - బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు
కొటారపు సత్యనారాయణ - మాజీ జడ్పీటీసీ, కన్నెపల్లి
జిల్లెల్ల అశోక్ గౌడ్ - మాజీ సర్పంచ్ వీరాపూర్